


# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 22 ఏప్రిల్ 2024




# ప్రజల ఆస్తులు లాక్కోవడానికి జగన్ పన్నాగం



* కుటిల ఆలోచనలతో కొత్త విధానాలను తీసుకొస్తున్నాడు
* ప్రభుత్వ ఆస్తులు తాకట్టు పెట్టిన వ్యక్తికి ప్రజల ఆస్తులు లాక్కోవడం పెద్ద విషయం కాదు
* ప్రజలు లోతుగా ఆలోచించి వచ్చే ఎన్నికల్లో జగన్ కు బుద్ధి చెప్పాలి
* వ్యక్తిగత విషయాలపై నిత్యం మాట్లాడే మూర్ఖుడు జగన్
* నవరత్నాల అమలు అనేది బూటకపు ప్రచారం మాత్రమే
* వైసీపీ... పందికొక్కుల గుంపు
* సంక్షేమంతో కూడిన అభివృద్దే లక్ష్యంగా కూటమి ప్రభుత్వ పాలన
* భీమవరం ప్రజలను గుండెల్లో పెట్టుకుంటాను
* భీమవరం వారాహి విజయభేరి సభలో శ్రీ పవన్ కళ్యాణ్

శతఘ్ని న్యూస్: 'జగన్ మెల్లగా ప్రజల ఆస్తులను లాక్కోవడానికి ప్లాన్ చేశాడు. ప్రజల ఆస్తి పత్రాలు జగన్ చేతిలో ఉండేలా స్కెచ్ వేశాడు. ప్రజలందరి ఆస్తి పత్రాలను ఇప్పటికే డిజిటలైజ్ చేశాడు. జగన్ తోపాటు అతడి అనుచరులు వాటిని ఆక్రమించడానికి, కొల్లగొట్టడానికి ప్రణాళికలు అమలు చేస్తున్నాడు. మొదట మన ఆస్తి పత్రాలు, పట్టాదారు పాస్ పుస్తకాలపై జగన్ బొమ్మ వేసుకున్నాడు. తర్వాత సర్వే రాళ్లపైనా బొమ్మలు వేసుకొని మురిసిపోయాడు. ఇప్పుడు కొత్తగా తీసుకొస్తున్న చట్టాలను ఉపయోగించుకొని డిజిటలైజేషన్ పేరుతో ప్రజల ఆస్తిలో పాగా వేయడానికి కుట్రలు చేస్తున్నాడ'ని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు వెల్లడించారు. ప్రభుత్వ భవనాలు, ఆస్తులను తాకట్టు పెట్టి అప్పులు తెచ్చుకున్న జగన్ కు ప్రజల ఆస్తులను బలవంతంగా లాక్కోవడం పెద్ద లెక్క కాదనే విషయాన్ని ప్రజలు గుర్తించాలని కోరారు. జగన్ ను అతడి బృందాన్ని ఈ ఎన్నికల్లో తన్ని తగలేయకపోతే, చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా ప్రజల పరిస్థితి అయిపోతుందని, తర్వాత మనల్ని ఎవరూ రక్షించలేరని హెచ్చరించారు. భీమవరంలో ఆదివారం నిర్వహించిన వారాహి విజయ భేరీ సభలో శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "నిజ జీవితంలో పవన్ కళ్యాణ్ దేశం, సమాజం కోసం చచ్చిపోవడానికి సిద్ధమైన వ్యక్తి. రాజకీయాల్లోకి రావాలని నిర్ణయించుకున్న రోజు నుంచి ఇప్పటి వరకు ఈ రోజు బతికితే చాలు అనుకునే బయటకు వస్తాను. ఇది హీరోయిజం కోసమో, మన్ననలు కోసమో చెప్పడం లేదు. ప్రజలందరి భవిష్యత్తు బాగుండాలంటే, అన్యాయం చేసే పాలకులపై ప్రాణాలకు తెగించే వ్యక్తి ఒకరు కావాలి. అది పవన్ కళ్యాణ్ అవుతాడు. గ్రంధి శ్రీనివాస్... నీ బాస్ జగన్ కు చెప్పు. నీ దగ్గర ఉన్న గంజాయి, బ్లేడ్ బ్యాచ్ సైన్యంతో వస్తారో, లేదా పులివెందుల బాంబులు విసిరే ఫ్యాక్షన్ వ్యక్తులతో వస్తారో రండి. నేను ఒక్కడినే వస్తా. మీరు చెప్పిన ప్రాంతానికి వస్తా. యుద్ధం అంటే యుద్ధం చేద్దాం రండి. మీలాంటి ప్రజాస్వామ్య ద్రోహులను నేను క్షమించను. మీ దాష్టీకాలను ఉపేక్షించను. ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగిస్తే ఎవరినైనా కాళ్లు, కీళ్లు విరిచేయడానికి సిద్ధంగా ఉంటాను.

* జగన్... నువ్వో మూర్ఖుడివి

ప్రజలందరికీ ఏదో మేలు చేస్తాడని 151 మంది ఎమ్మెల్యేలు, 30 మంది ఎంపీలను జనం జగన్ కు ఇస్తే ఏం మాట్లాడాలో కూడా తెలియకుండా అదుపు తప్పి మాట్లాడుతున్నాడు. నేను జగన్ తోపాటు అతడి కుటుంబ సభ్యులను ప్రశ్నిస్తున్నాను. నేను ఎప్పుడైనా మీ ఇంట్లో వారి గురించి తప్పుగా మాట్లాడానా..? మీ ఇంట్లోని ఆడపడుచుల గురించి మాట్లాడానా..? మీరు మాత్రం మా ఇంట్లో వారి గురించి ఏమైనా మాట్లాడవచ్చా..? నోరు ఎలా ఉంది జగన్..? మీ సతీమణి భారతి గారిని పెళ్లాం అంటే నీకు ఫర్వాలేదా..? నీకు బాధ కలగదా..? నువ్వు మాత్రం మా వ్యక్తిగత జీవితాలపై నోటికి ఏది వస్తే అది మాట్లాడతావు. నోటికి ఏ మాటొస్తే ఆ మాట వాడతావు. అసలు నీకు బుద్ధుందా..? నీవు ముఖ్యమంత్రివేనా..? ఎవరి వ్యక్తిగత జీవితంలో బాధలు, వెతలు ఉండవు. అందరి జీవితాలు సాఫీగా సాగిపోతాయా..! మా వ్యక్తిగత జీవితాల్లో సమస్యలు వస్తే అది రాజకీయానికి సంబంధం ఏంటి? నా నుంచి విడిపోయిన ఆడపడుచులను కూడా నువ్వు వదలకుండా తిడుతున్నావు. ముగ్గురు పెళ్లాలనే మూర్ఖుడివి.. దిగజారి మాట్లాడే మూర్ఖుడివి. జగన్ ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడు. నీకు భయపడటానికి నేను రాజకీయాల్లోకి రాలేదు. ప్రజలు కూడా జగన్ వాడుతున్న భాషపై ఆలోచించాలి. ఇలాంటి వారిని వదిలేస్తే తర్వాత ప్రజలను కూడా వదలడు. శ్రీమతి నారా భువనేశ్వరి గారిని, సొంత చెల్లెళ్లు శ్రీమతి షర్మిళ గారిని, డా.సునీత గారినే వదలకుండా ఇష్టానుసారం తిట్టించిన వ్యక్తి. రేపు జగన్ తోపాటు అతడి రౌడీ బ్యాచ్ కూడా మన ఇళ్ల మీద పడి ఇష్టానుసారం మాట్లాడితే, మన ఇంట్లో వారిపై దాడులు చేస్తే ఏమవుతుందో ఆలోచించండి. నాయకుడిని బట్టే కార్యకర్తలు తయారు అవుతారు. జగన్ ను చూసి అతడి కార్యకర్తలు కూడా మన ఇంట్లోని వారిని దుర్భాషలాడితే మనం తట్టుకోగలమా..? ఏమైనా చేస్తే ఏంటి పరిస్థితి..? అనేది ఆలోచించండి.

* భీమవరం బాధ్యత నాది

జగన్ మాట్లాడితే నేను భీమవరం నుంచి పారిపోయానని ప్రచారం చేస్తున్నాడు. రాబోయే ఎన్నికల్లో ఎవరు ఉంటారో ఎవరు పారిపోతారో చూపిస్తాను. ఎందరో మహనీయులు పుట్టిన భీమవరం నేలను గ్రంధి శ్రీనివాస్ అనే రౌడీ ఎమ్మెల్యే ఏలుతున్నాడు. నేను భీమవరం నుంచి పారిపోలేదు. భీమవరాన్ని మరింత బలోపేతం చేయడానికి ఉన్నాను. బలమైన నాయకుడు శ్రీ అంజిబాబు గారికి అండగా నిలిచి, భీమవరంలో ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందించే బాధ్యతను తీసుకొంటాను. ఇక్కడే ఇల్లు కట్టుకొని, అవసరం అయితే అంజిబాబు గారితోపాటు భీమవరం వాసుల సమస్యలు తీర్చే బాధ్యత తీసుకుంటాను. భీమవరం అనే అద్భుతమైన నగరానికి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లేకుండా చేసిన వ్యక్తి గ్రంధి శ్రీనివాస్. నీకు రోజులు దగ్గర పడ్డాయి. నీ రౌడీయిజం ఎక్కువ అయింది. గ్రంధి శ్రీనివాస్ చేస్తున్న ఆగడాలు, అనుచరులు చేస్తున్న పనులు ప్రజలకు నచ్చడం లేదు. వచ్చే ఎన్నికల్లో గ్రంధి శ్రీనుకి డిపాజిట్లు రాకుండా చేయడమే మనందరి లక్ష్యంగా పనిచేద్దాం. వైసిపి.. ఓ పందికొక్కుల గుంపు. వాటిని లాగి పడేయాలి.

* సంక్షేమంతో కూడిన అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యం

సంక్షేమంతో పాటు అభివృద్ధి లక్ష్యంగా కూటమి పని చేస్తుంది. ఎన్నికల్లో ప్రతి వాగ్దానాన్ని, హామీని అమలు అయ్యేలా చూస్తాం. హామీలకు జవాబుదారీగా పనిచేస్తాం. నదుల అనుసంధానం ప్రక్రియకు శ్రీకారం చుట్టి, రాష్ట్రంలోని ప్రతి చేనుకూ నీరు అందేలా చూస్తాం. రాష్ట్రాన్ని మళ్లీ కళకళలాడే అన్నపూర్ణలా తయారు చేస్తాం. సముద్రంలోకి వృధాగా పోయే ప్రతి నీటి బొట్టు వాడుకుంటాం. పోలవరం తక్కువ సమయంలో పూర్తి చేస్తాం. యువతకు నైపుణ్యం కల్పించి ప్రతి చేతికి పని ఉండేలా చూస్తాం. ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ అందిస్తాం. అన్నా క్యాంటీన్లతోపాటు డొక్కా సీతమ్మ క్యాంటీన్లను తీసుకొస్తాం. జగన్ లా నేను మూడో తరం రాజకీయ నాయకుడ్ని కాదు.. మొదటితరం నాయకుడిని. జగన్ మాదిరి వేల కోట్లు ఉన్న జీవితం నాది కాదు. సగటు మధ్య తరగతి మనుషుల ఆలోచనలున్న వాడిని. కచ్చితంగా సగటు మనుషుల వేదనలు మనసుతో విని వాటిని పరిష్కరిస్తాను. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే భీమవరం డంపింగ్ యార్డు సమస్యను మొదట తీరుస్తాం. చెత్తను ఎక్కడ పడితే అక్కడ పడేయకుండా దాన్ని శుద్ధి చేసేలా చూస్తాం. అలాగే నియోజకవర్గంలో అసంపూర్తిగా ఉన్న బ్రిడ్జిలు, రింగు రోడ్డు, సాగునీటి కాలువలకు మరమ్మతులు, రోడ్ల నిర్మాణం చేసే బాధ్యత తీసుకుంటాం. వీరవాసరం తాగునీటి కష్టాలు అలాగే ఉండిపోయాయి. 3 వేల టిడ్కో ఇళ్లు లబ్ధిదారులకు ఇవ్వలేదు. ఆక్వా యూనివర్సిటీ ఊసే లేదు. నిరుద్యోగ యువతను మోసం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీల నుంచి పారిపోయిన వ్యక్తి జగన్. భీమవరం అభివృద్ధికి పూర్తిస్థాయిలో కట్టుబడి పనిచేస్తానని హామి ఇస్తున్నాను.

* నవరత్నాల అమలు... ఓ అబద్ధపు ప్రచారం

జగన్ మాట్లాడితే నవరత్నాలను పూర్తిస్థాయిలో అమలు చేశామని గ్లోబెల్ ప్రచారం చేసుకుంటున్నాడు. జగన్ చెప్పినవన్నీ చేస్తే ప్రజల నుంచి ఇంతటి తిరుగుబాటు ఎందుకు వస్తుంది..? ఏం చేయకుండానే ప్రచారం చేసుకొని పాలన సాగించడం మొదటి నుంచి అలవాటుగా చేసుకున్నాడు. పింఛన్ల తొలగింపులు దారుణంగా చేశాడు. ఎన్నికల ముందు రూ.3 వేలకు పింఛను పెంచి, మంచి చేశానని చెబుతున్నాడు. మధ్యలో పెంచాల్సిన పింఛను మీద మాట్లాడడు. డ్వాక్రా మహిళలకు ఇచ్చే రూ.5 లక్షల సున్నా వడ్డీ రుణాన్ని జగన్ రూ.3 లక్షలకు కుదించాడు. డిఫాల్ట్ కాని డ్వాక్రా సంఘాలను కూడా రుణాలు ఇవ్వకుండా రకరకాలుగా నలిపేస్తున్నాడు. ఓటీఎస్ పేరుతో బలవంతపు వసూళ్లు చేశాడు. ఆరోగ్య మిత్ర, కళ్యాణమిత్రలను తీసేశారు. మహిళలకు ఉన్నతి పథకం తీసేశారు. కొత్త లోను ఇవ్వలేదు. కేంద్రం అమలు చేస్తున్న దీన్ దయాల్ విద్యాయోజన కింద ప్రతి విద్యార్థికి రూ.30 వేల నుంచి రూ.40 వేలు ఖర్చు చేస్తోంది. ఆ నిధులు ఏమయ్యాయో తెలీదు. యువతకు చెందిన నైపుణ్యాభివృద్ధి నిధులను సజ్జలకు, అతడి సలహాదారులకు జీతాలుగా చెల్లిస్తున్నాడు.

* యువతలో నైపుణ్యాలు వెలికి తీస్తాం

కూటమి ప్రభుత్వం యువతను నైపుణ్యవంతులుగా తయారు చేసి, వారికి దారి చూపించే బాధ్యతను తీసుకుంటుంది. యువతకు ఏం కావాలో.. వారిలో ఉన్న నైపుణ్యం ఏంటో తెలుసుకుంటాం. ఎన్నో ఉన్నత ఆలోచనలున్న యువశక్తిని రూ.5 వేలకు కట్టిపడేసేలా పాలన ఉండదు. కూటమి ప్రభుత్వం ఇంటికి పెద్దన్నలా పని చేస్తుంది. నాకు నెల రోజులుగా నిత్యం వైరల్ జ్వరం వస్తూనే ఉంది. అయినా బలంగా నిలబడే ఉన్నాను. ఎందుకంటే కచ్చితంగా ప్రజల కోసం నిలబడాల్సిన సమయం ఇది. జగన్ లాంటి ఫాక్షన్ నాయకుడ్ని తన్ని తగలేయడానికి నాలాంటి విప్లవ భావాలున్న వ్యక్తి కావాలి. సమాజానికి స్వేచ్ఛ కోసం నిజాయతీగా పోరాడుతాను. జగన్ నువ్వు రాజ్యాంగ స్ఫూర్తిని తుంగలో తొక్కితే నిన్ను జనం కాళ్లతో తొక్కుతారు. కొత్త కూటమి ప్రభుత్వంలో ఏ పథకాన్ని తీసేయం. యువతకు ఉద్యోగాలు, మహిళలకు భద్రత కల్పిస్తాం. అసెంబ్లీలో సీపీఎస్ పై చర్చ నేనే మొదలుపెట్టిస్తాను. కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యపై పరిష్కారం చూపిస్తాం. బూతుల రాజకీయం కాకుండా బాధ్యత రాజకీయం ఆంధ్రప్రదేశ్ లో ఇక మొదలుకాబోతోంది'' అన్నారు.

SRI TV శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

సోమవారం, 22 ఏప్రిల్ 2024




# ప్రతి చేతికి పని... ప్రతి చేనుకు నీరు_ _ _ ఇదే కూటమి లక్ష్యం



* అధికారంలోకి రాగానే వైసీపీ కంటే మెరుగైన సంక్షేమ పథకాలు అందిస్తాం
* ఏ సంక్షేమ పథకానికీ కోత పడదు
* సంపద సృష్టించి సంక్షేమ పథకాలు అమలు చేస్తాం
* పోలవరాన్ని సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తాం
* ఆటో డ్రైవర్ల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా మహిళలకు ఆర్టీసీ బస్సు ప్రయాణం ఉచితం చేస్తాం
* ఆక్వా సాగుకు గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకుంటాం
* రాష్ట్రంలో అందరూ స్వేచ్ఛగా జీవించేలా ఎన్డీయే కూటమి ప్రభుత్వం చేస్తుంది
* ఎన్డీయే కూటమికి మద్దతుగా మాట్లాడినందుకు మెగాస్టార్ శ్రీ చిరంజీవిపై వైసీపీ అవాకులుచవాకులు పేలుతోంది
* జగన్ పొగరెక్కి మాట్లాడుతున్నాడు
* నరసాపురం వారాహి విజయభేరి బహిరంగ సభలో జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్

శతఘ్ని న్యూస్: “ప్రతి చేతికి పని... ప్రతి చేనుకు నీరు” లక్ష్యంతో జనసేన– తెలుగుదేశం– బీజేపీ కూటమి పని చేస్తుందని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రకటించారు. అధికారంలోకి రాగానే వైసీపీ కంటే మెరుగైన సంక్షేమ పథకాలు అందించడంతో పాటు అభివృద్ధిపై దృష్టి పెడతామని చెప్పారు. ఏ సంక్షేమ పథకానికీ కోత పడదని హామీ ఇచ్చారు. రాష్ట్రానికి జీవనాడిలాంటి పోలవరాన్ని సాధ్యమైనంత త్వరగా పూర్తి చేస్తామని... నదులను అనుసంధానం చేసి బీడు భూములను సస్యశ్యామలంగా మారుస్తామని అన్నారు. చేతి వృత్తులు, కుల వృత్తులకు పెద్దపీట వేస్తామని, 50 ఏళ్లు దాటిన ప్రతి బీసీకి ఒకటో తేదీనే రూ. 4 వేలు ఫించన్ అందిస్తామని హామీ ఇచ్చారు. ఆదివారం నరసాపురంలో వారాహి విజయ భేరి బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ... “నరసాపురంతో నాకు ఎంతో అనుబంధం ఉంది. ఎన్నో తీపి గుర్తులు నాకు ఈ ప్రాంతంతో ఉన్నాయి. 2019 సార్వత్రిక ఎన్నికల్లో బొమ్మిడి నాయకర్ గారు చాలా తక్కువ ఓట్లతో ఓడిపోయారు. ఈసారి ఆయన్ను ఇక్కడ నుంచి భారీ మెజార్టీతో గెలిపించి శాసనసభకు పంపించాలి. జనసేన పార్టీ దశాబ్ద కాలం పాటు ఎన్నో కష్టాలు, ఒడిదుడుకులు ఎదుర్కొని నిలబడింది. మధ్యతరగతి నుంచి వచ్చిన నాలాంటి వాడికి డబ్బు మదం, గుండాగిరి, దోపిడీ వ్యవహారాలు చేసే జగన్ పార్టీని ఎదుర్కోవాలంటే ఎంత సత్తా కావాలో ఒక్క సారి ఆలోచించండి. చిన్న చిన్న టౌన్లలో పెరిగాను. సామాన్యుడు పడుతున్న కష్టాలు తెలుసు. రెండు చోట్ల ఓడిపోయినా ఈ రోజు మీముందు నిలబడ్డాను అంటే దానికి కారణం మీరు చూపించిన ప్రేమ, అభిమానాలే.



* సంక్షేమం, అభివృద్ధిని జోడెద్దుల్లా పరిగెట్టిస్తాం

2024 సార్వత్రిక ఎన్నికలు చాలా కీలకమైనవి. మన భవిష్యత్తును నిర్దేశించే ఎన్నికలు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కేంద్రం సపోర్టు చాలా అవసరం. అందుకే బీజేపీని కూటమిలోకి తీసుకొచ్చాం. జగన్ మీద ఉన్నట్లు మా మీద అవినీతి కేసులు లేవు. మేము కేంద్రాన్ని ఏదైనా అడిగితే ఏపీ అభివృద్ధి గురించి అడుగుతాం తప్ప... వ్యక్తిగత సహాయాలు అడగాల్సిన అవసరం లేదు. కూటమిలోకి రాకముందు బీజేపీ పెద్దలను ఒకటే అడిగాను... 5 కోట్ల మంది ఆంధ్రులకు అండగా నిలబడాలి అని అడిగితే పెద్ద మనసుతో వాళ్లు ముందుకొచ్చారు.

* హామీల అమలుకు జనసేన బాధ్యత తీసుకొంటుంది

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలనే ఒకే ఒక్క లక్ష్యంతో కూటమి పని చేస్తుంది. అధికారంలోకి రాగానే స్కూలుకి వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ. 15,000 చొప్పున ఎంతమంది స్కూలుకు వెళితే అంతమందికి అందిస్తాం. ప్రతి రైతుకు ఏటా రూ. 20,000 ఆర్థిక సాయం చేస్తాం. ప్రతి ఇంటికి ఉచితంగా ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు, ప్రతి మహిళకి నెలకు రూ. 15 వందలు ఇస్తాం. ఆటో డ్రైవర్ల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పిస్తాం. పేదల కడుపునింపడానికి అన్న క్యాంటీన్లతో పాటు డొక్కా సీతమ్మ క్యాంటీన్లు ఏర్పాటు చేస్తాం. స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం ఉన్న బీసీల రిజర్వేషన్లను వైసీపీ 24కు తగ్గించింది. దీంతో చాలా మంది బీసీలు రాజకీయ ప్రాధాన్యం కోల్పోయారు. కూటమి అధికారంలోకి రాగానే బీసీల రిజర్వేషన్లను తిరిగి 34 శాతానికి పెంచుతాం. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల నిధులను వారి సంక్షేమం, అభివృద్ధి కోసమే వినియోగిస్తాం. ఇక్కడ మహిళలు క్రొయేషియా లేసులు తయారీ చేస్తారు. ఇంట్లో అల్లికలు చేసేవారు. ఒకప్పుడు వేలలో ఉండేవారు, ఇప్పుడు ప్రోత్సాహం లేక వందల్లో ఉన్నారు. వారికి మార్కెటింగ్ సదుపాయాలు కల్పించి మహిళలకు ఆర్థిక సాధికారత కలిగేలా చూస్తాం. జగన్ మాదిరి వెంటనే చేస్తాను, రెండు నెలల్లోనే చేసేస్తాను అని మాయ మాటలు చెప్పడం లేదు. మా కూటమి మాట తప్పదు. హామీల అమలు బాధ్యతను జనసేన తీసుకొంటుంది. అన్నిటికంటే ముఖ్యంగా రాష్ట్రంలో ప్రజలు స్వేచ్ఛగా జీవించేలా ఎన్డీయే కూటమి ప్రభుత్వం చేస్తుంది. ఇక్కడ చిరంజీవి గారు, రజినీకాంత్ గారి లాంటి స్టార్స్ కూడా స్వేచ్ఛగా తమ అభిప్రాయాలు చెప్పలేని పరిస్థితి ఉంది. వారు తమ అభిప్రాయాలు పంచుకోగానే వైసీపీ ఇష్టానుసారం మాట్లాడి వేధిస్తోంది.

* ఆక్వా రంగాన్ని వైసీపీ నిలువునా ముంచేసింది



వశిష్ట గోదావరిపై వారధి నిర్మించాలని ఈ ప్రాంత వాసుల దశాబ్దాల కల. ఆ కలను కూటమి ప్రభుత్వం సాకారం చేస్తుంది. వశిష్ట వారధి నిర్మించకుండా ఓట్లు అడగబోమని వైసీపీ నాయకులు గత ఎన్నికల్లో చెప్పారు. వాళ్లు ఓట్లు అడగడానికి మన ఇంటికి వస్తే వంతెన నిర్మించ లేదు ఓట్లు అడిగే హక్కు లేదని చెప్పండి. వైసీపీ ప్రభుత్వం ఆక్వా పరిశ్రమను నిండా ముంచింది. ఏటా వేలాది కోట్లు విదేశీ మారకద్రవ్యం తెచ్చిపెట్టే ఆక్వా రంగాన్ని జగన్ ప్రభుత్వం సర్వనాశనం చేసింది. మద్దతు ధర సంగతి పక్కనబెడితే, ఇవ్వాల్సిన రాయితీలకే జగన్ ప్రభుత్వం ఎగనామం పెట్టింది. ఆక్వా సాగు చేసే రైతులకు యూనిట్ 1.50 పైసల చొప్పున విద్యుత్ రాయితీ ఇచ్చేవారు. వైఎస్ జగన్ సీఎం అయ్యాక దానికి పరిమితులు విధించారు. రొయ్య హేచరీస్ యూనిట్ ధర రూ. 8 పెంచేశారు. సీడు రేటు గతంలో కంటే 11 వందలు పెరిగింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆక్వా సాగుకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు ఆక్వా రైతులకు ఇస్తున్న రూ.1.50 పైసల విద్యుత్ సబ్సిడీ అమలులో జోన్ పరిధి నిబంధన తొలగిస్తాం. నాణ్యమైన సీడు రైతులకు లభించేలా చూస్తాం. గుజరాత్ తర్వాత ఎక్కువ తీర ప్రాంతం మన రాష్ట్రంలోనే ఉంది. మత్స్యకారులు పక్క రాష్ట్రాలకు వలసపోకుండా జెట్టీలు నిర్మిస్తాం. 70 లక్షల మంది మత్స్యకారుల కడుపుకొట్టడానికి వైసీపీ ప్రభుత్వం జీవో నెంబర్ 217 తీసుకొస్తే... దానిని బలంగా వ్యతిరేకించాం. దానిని నరసాపురం వేదికగానే చింపేశాం. కూటమి అధికారంలోకి రాగానే ఆ జీవోను రద్దు చేస్తాం. 56 మత్స్యకార సొసైటీలకు లోన్లు ఇవ్వలేదు. ఎన్డీఏ కూటమి రాగానే లోన్లు వచ్చేలా బాధ్యత తీసుకుంటాం. మత్స్యకారులకు ప్రమాదబీమా రూ. 10 లక్షలు అందిస్తాం. విశాఖ హార్బర్ లో అగ్నిప్రమాదం జరిగి బోట్లు కాలిపోతే ప్రతి బోటుకు రూ. 50 వేలు ఆర్థిక సాయం అందించాను. జనసేన ఇచ్చిన ఆర్థిక సాయం తీసుకుంటే ప్రభుత్వం నుంచి రావాల్సిన నష్టపరిహారం ఇవ్వమని బెదిరించినా పట్టించుకోకుండా నా వెనక మత్స్యకారులు నిలబడ్డారు. మీ కోసం బలంగా నిలబడతాను. చాలా మంది మత్స్యకారులు అంతర్జాతీయ జలాల్లోకి పొరపాటున వెళ్లి పక్క దేశాల జైల్లో మగ్గిపోతున్నారు. నాకు ఉన్న సత్సంబంధాలను ఉపయోగించి మిమ్మల్ని మీ ప్రాంతాలకు తీసుకొచ్చే బాధ్యత తీసుకుంటాను.

* జగన్ పెంపుడు కుక్కలు మొరుగుతాయి

అన్ని కులాలు, వర్గాలు బాగుండాలి అని కోరుకునే వాడిని నేను. ఏ ఒక్క కులం, వర్గం కోసం జనసేన పార్టీని స్థాపించలేదు. అలా పెడితే అది ఎంతోకాలం నిలబడదు. స్థానిక ఎమ్మెల్యే ప్రసాద రాజు గారు ఒక సామాజిక వర్గం మీద కక్ష పెట్టుకున్నారని నా దృష్టికి వచ్చింది. అందులో భాగంగా ఆ సామాజికవర్గానికి చెందిన 40 మంది అధికారులను బదిలీ చేయించడం చాలా అన్యాయం. మనం పుట్టిన కులంతో పాటు అన్ని కులాలను గౌరవిస్తేనే సమాజం బాగుపడుతుంది. ప్రపంచంలో నేను ఏ మూలకు వెళ్లినా కులాలు, మతాలకు అతీతంగా ప్రేమిస్తారు. అందరివల్ల ఎదిగిన నేను ఏ ఒక్క కులం కోసమో ఎందుకు పని చేస్తాను..? జగన్ చిల్లర రాజకీయాలు చూస్తే జాలేస్తుంది. నన్ను నా కులం నాయకులతో తిట్టిస్తాడు. ఆయన శివశివాని స్కూల్లో పేపర్లు లీక్ చేస్తున్నప్పుడు నేను విప్లవ నాయకుల గురించి చదువుతున్నాను. నన్ను మీరెంత కవ్వించినా సహనం కోల్పోను. రాజ్యాంగం నమ్మినవాడు రాజకీయం చేస్తే ఎలా ఉంటుదో జగన్ కు చూపిస్తాను. ఏ సామాజకవర్గానికి చెందిన నాయకుడైనా జగన్ చెంతకు వెళ్లగానే రౌడీలు, గూండాల్లా మారిపోతున్నారు. నేను ఏదైనా మాట్లాడితే నా సామాజికవర్గానికి చెందిన జగన్ పెంపుడు కుక్కలు బయటకు వచ్చి మొరుగుతాయి. మేము మేము కాపులం ఏమైనా అనుచ్చు అనుకుంటున్నారేమో... నాలుక పీకేస్తా జాగ్రత్త.

కొనసాగింపు తదుపరి పేజీలో...

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 22 ఏప్రిల్ 2024






* సజ్జల గారు ... ఒళ్లు దగ్గరపెట్టుకొని మాట్లాడండి

అజాతశత్రువు లాంటి చిరంజీవి గారిపై సజ్జల రామకృష్ణ రెడ్డి నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు. కూటమి అభ్యర్థులైన అనకాపల్లి ఎంపీ శ్రీ సీఎం రమేష్, పెందుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ పంచకర్ల రమేష్ లకు మద్దతుగా చిరంజీవి గారు మాట్లాడితే ... ఆయనపై అవాకులు చవాకులు పేలుతున్నారు. డబ్బు, అధికార మదం ఎక్కువై కొట్టుకుంటున్నారు. ఆ రోజు రజనీకాంత్ గారు చంద్రబాబు గారి గురించి రెండు ముక్కలు మంచిగా మాట్లాడితే ఓర్చుకోలేకపోయారు. ఆయన్ను ఇష్టమొచ్చినట్లు తిట్టారు. ఇప్పుడు చిరంజీవి గారి మీద పడుతున్నారు. ఎంతమంది కలిసి వచ్చినా సింహం సింగిల్ గానే వస్తుందని మాట్లాడుతున్నారు. వీళ్ల మొహం ఎప్పుడైనా అద్దాల్లో చూసుకున్నారా..? వీళ్లు సింహాలంట. వీళ్లు సింహాలు కాదు గుంట నక్కలు. మీతో పోరాడుతున్నది సింహం అని గుర్తు పెట్టుకోండి. సజ్జల గారు ... మా అన్నయ్య చిరంజీవి గారి జోలికి రావొద్దు. ఆయన కాంగ్రెస్ లో ఉంటారో ఇంకో పార్టీకి మద్దతు ఇచ్చుకుంటారో ఆయనిష్టం. మీ పాలసీలు బాగున్నాయి అని ఆయన మాట్లాడినప్పుడు పొగిడిన మీరు ... ఇప్పుడు వేరే వాళ్లకు మద్దతు ఇస్తే ఓర్చుకోలేకపోతున్నారు. ఆయన ఎవరికైనా మద్దతు ఇవ్వొచ్చు ఆ స్వేచ్ఛ ఆయనకు ఉంది. అది అర్థం చేసుకున్నాను కనుకే ఆనాడు ఆయన వైసీపీకి మద్దతుగా మాట్లాడితే నేను వ్యతిరేకించలేదు. ఇంకోసారి చిరంజీవి గారి గురించి, రాష్ట్ర ప్రజల గురించి మాట్లాడేటప్పుడు ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడండి. సజ్జల పులివెందుల నుండి వచ్చి ఉండొచ్చు... ఒక విప్లవ నాయకుడు రాజకీయం చేస్తే ఎలా ఉంటుందో నేను చేసి చూపిస్తాను.

* కూటమి అభ్యర్థులను ఆశీర్వదించండి

జగన్ పొగరెక్కి కొట్టుకుంటున్నాడు. ఇన్నాళ్లు ఆయనకు ఎదురు మాట్లాడేవాడు లేకపోవడంతో అలా తయారయ్యాడు. ఆ రోజులు పోయాయి. నాకు అధికారం ఉన్నా లేకపోయినా ఒకేలా మాట్లాడతాను. జగన్ కులాలను విడగొడితే నేను ఏకం చేస్తాను. దళితుడిని చంపి డోర్ డెలివరీ చేస్తే ... చంపిన వ్యక్తిని జక్కంపూడి రాజా భుజాల మీద ఎత్తుకొని ఊరేగించాడు ఇది ఎంత దురహంకారం. బ్లేడ్ బ్యాచ్ లు, రౌడీమూకలను పెట్టి ప్రజలను నియంత్రించాలని చూస్తున్నారు. విప్లవ భావాలు ఉన్న వ్యక్తి రాజకీయం చేస్తే ఎలా ఉంటుందో మీకు చూపిస్తాను. సామాజిక మాధ్యమాల్లో పిచ్చి పిచ్చి వాగుడు వాగితే మరిచిపోయే వ్యక్తిని కాదు. మైనార్టీలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది. వాళ్ల మీద ఈగ కూడా వాలనివ్వం. ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో అన్యమత ప్రచారాలు వద్దని చెప్పాను తప్ప ... మత ప్రచారం తప్పు అని ఏనాడు చెప్పలేదు. నరసాపురం లోక్ సభ అభ్యర్థిగా కూటమి తరపున శ్రీ భూపతిరాజు శ్రీనివాస వర్మ, నరసాపురం శాసనసభ నుంచి శ్రీ బొమ్మిడి నాయకర్ పోటీ చేస్తున్నారు. వారిని భారీ మెజార్టీతో గెలిపించాల"ని కోరారు.

## జనసేనానికి నరసాపురం బ్రహ్మరథం



* వారాహి విజయభేరి యాత్రకు తరలి వచ్చిన ప్రజావాహిని
* హారతులతో స్వాగతం పలికిన వీర మహిళలు, జన సైనికులు
* జనప్రభంజనం మధ్య భారీ రోడ్ షో

శతఘ్ని న్యూస్: నరసాపురం పట్టణాన్ని జనసైన్యం ముంచెత్తింది. రహదారుల వెంట వీర మహిళలు బారులు తీరారు. హారతులు, జేజేలతో వారాహి విజయభేరీ యాత్రకు తరలివచ్చిన శ్రీ పవన్ కళ్యాణ్ గారికి అఖండ స్వాగతం పలికారు. జన సైనికుల కేరింతలు, ఆడపడుచుల ఆత్మీయ స్వాగతం మధ్య సుమారు ఐదు కిలోమీటర్లు రోడ్ షో నిర్వహించారు. స్వర్ణాంధ్ర కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హెలీప్యాడ్ నుంచి మున్సిపల్ కాంప్లెక్స్ సమీపంలో నిర్వహించిన బహిరంగ సభ వరకు రహదారులు జనంతో కిక్కిరిశాయి. ప్రతి ఒక్కరికీ అభివాదం చేస్తూ శ్రీ పవన్ కళ్యాణ్ గారు ముందుకు సాగారు. స్వర్ణాంధ్ర కళాశాల ప్రాంగణంలోనే పలువురు యువకులు తమ సమస్యలను ప్లకార్డుల రూపంలో ప్రదర్శించారు. తమ సమస్యలపై శ్రీ పవన్ కళ్యాణ్ గారు గళం విప్పాలని కోరగా, ఆయన ప్లకార్డులను స్వీకరించారు. రోడ్డుకి ఇరువైపులా బారులు తీరిన ఆడపడుచులు హారతులు పట్టగా వాటిని స్వీకరిస్తూ ముందుకు సాగారు. జాతీయ రహదారికి చేరుకోగానే పెద్ద సంఖ్యలో బైకులతో యువత శ్రీ పవన్ కళ్యాణ్ గారిని అనుసరించారు. యర్రంశెట్టివారిపాలెం, రుస్తుంబాద, గాంధీబొమ్మ సెంటర్ మీదుగా సభా వేదికకు చేరుకున్నారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారు వేదిక పైకి వచ్చిన దగ్గర నుంచి ప్రసంగం ముగిసేంత వరకు ఆడపడుచులు హారతులతో ఆయనకు దిష్టి తీస్తూ కనబడడం గమనార్హం.

* తాపీ బహూకరించిన భవన నిర్మాణ కార్మికులు

భవన నిర్మాణ కార్మికుల తరపున ప్రతి సభలో గళం విప్పుతూ.. మొదటి రోజు నుంచి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న శ్రీ పవన్ కళ్యాణ్ గారికి వారాహి విజయ భేరీ సభ వద్ద భవన నిర్మాణ కార్మికులు జనసేన ముద్రతో కూడిన తాపీ, సిమెంటు పనికి ఉపయోగించే ఇనుప గమేలాను జ్ఞాపికలుగా అందచేశారు. కూటమి ప్రభుత్వంలో భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉంటామని ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్పష్టం చేశారు.

* జిల్లా కేంద్రం పోయింది.. అవినీతి పెరిగింది: శ్రీ బొమ్మిడి నాయకర్

ఐదేళ్ల వైసీపీ పాలన నమ్మి ఓటు వేసిన అన్ని వర్గాలను నాశనం చేసింది. నరసాపురానికి రావాల్సిన జిల్లా కేంద్రం పోయింది. ఇక్కడ ఎమ్మెల్యే అవినీతి తారా స్థాయికి చేరిందని కూటమి బలపర్చిన నరసాపురం అసెంబ్లీ జనసేన అభ్యర్థి శ్రీ బొమ్మిడి నాయకర్ స్పష్టం చేశారు. ఆయన మాట్లాడుతూ "స్థానిక ఎమ్మెల్యే ప్రసాదరాజు ప్రశ్నించిన ప్రతిపక్షాల మీద కేసులు పెట్టించాడు.. కులాల మధ్య చిచ్చుపెట్టాడు. ఇక్కడ మెడికల్ కాలేజీ తేలేకపోయాడు. తాగునీటి కటకట. కూటమి ప్రభుత్వంలో శ్రీ పవన్ కళ్యాణ్ గారి నాయకత్వంలో ప్రతి సమస్యా పరిష్కరిస్తాం. 13వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు మద్దతు పలకాలి" అని అన్నారు. కూటమి బలపర్చిన బీజేపీ పార్లమెంటు అభ్యర్థి శ్రీ భూపతిరాజు శ్రీనివాసవర్మ మాట్లాడుతూ.. "రాష్ట్రంలో సాగుతున్న అవినీతి, విధ్వంసకర పాలనను తరిమికొట్టాలి. శ్రీ పవన్ కళ్యాణ్ గారి చొరవతో, శ్రీ మోదీ గారు, శ్రీ చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ముందుకు వచ్చింది. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న శ్రీ మోదీ గారికి, రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించిన శ్రీ చంద్రబాబు గారికి శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఛరిష్మా తోడయ్యింది. వీరిని ఢీ కొట్టే ప్రయత్నం చేసిన జగన్ ఎన్నికల తర్వాత బెంగళూరుకి వలస పోకతప్పద"ని అన్నారు. సభలో జనసేన నేత, మాజీ మంత్రి శ్రీ కొత్తపల్లి సుబ్బారాయుడు, మాజీ శాసనసభ్యులు శ్రీ బందారు మాధవనాయుడు, జనసేన రాష్ట్ర కార్యదర్శి శ్రీ చాగంటి మురళీకృష్ణ, నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ శ్రీ పొత్తూరి రామరాజు, బీజేపీ ఇంఛార్జ్ శ్రీ మేకల సతీష్ తదితరులు ప్రసంగించారు.




## 42, 43వ డివిజన్ లలో సత్యనారాయణ సుజనా చౌదరి పర్యటన

శతఘ్ని న్యూస్: విజయవాడ: పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే ఉమ్మడి అభ్యర్థి సత్యనారాయణ సుజనా చౌదరి ఆదివారం 42, 43వ డివిజన్ లలో పర్యటించారు. ఈ సందర్భంలో స్థానిక ప్రియదర్శిని కాలనీ 450, 300 ఎస్ ఎఫ్ టి బ్లాక్స్, హౌసింగ్ బోర్డ్ కాలనీని సందర్శించి ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను వారు తెలుసుకున్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక అదేవిధంగా పశ్చిమ నియోజకవర్గం గెలిచిన వెంటనే మీ సమస్యలన్నింటిని ఒక నెల రోజుల వ్యవదిలో పరిష్కరిస్తానని ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ 42 అడుగుల అధ్యక్షురాలు తిరుపతి అనూష 42వ డివిజన్ అధ్యక్షుడు ముదిరాజ్ శివాజీ, యేదుపాటి రమణి యేదుపాటి రామయ్య, జనసేన పార్టీ ప్రచార కమిటీ, విజయవాడ అర్బన్ కోఆర్డినేటర్ తిరుపతి సురేష్ మరియు జనసేన టిడిపి బిజెపి పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం




సోమవారం, 22 ఏప్రిల్ 2024



## పవన్ పర్యటన విజయవంతం చేద్దాం!

శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం: జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తాడేపల్లిగూడెం పర్యటనను విజయవంతం చేయాలని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి వలవల బాబ్జి పిలుపునిచ్చారు. తాడేపల్లిగూడెంలోని టిడిపి కార్యాలయం వద్ద ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఇన్చార్జిలిద్దరూ మాట్లాడారు. తాడేపల్లిగూడెం జీవి మాల్ సెంటర్లో సోమవారం సాయంత్రం ఐదు గంటలకు పవన్ బహిరంగ సభ ఉంటుందని దీనికి నియోజకవర్గ నలుమూలల నుంచి జనసేన టిడిపి బిజెపి నాయకులు కార్యకర్తలు భారీగా తరలి రావాలని కోరారు. ప్రజల పక్షాన, రాష్ట్ర భవిష్యత్తు కోసం కూటమి నాయకుడు చేస్తున్న ధర్మ యుద్ధానికి ప్రజలందరూ మద్దతు ప్రకటించాలన్నారు. అవినీతి వైయస్సార్ పార్టీని కూకటి వేళ్ళతో పెకలించాలంటే ప్రజలందరూ తలో చేయి వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## బలిజిపేట మండలంలో జనసేన పార్టీలో చేరికలు



శతఘ్ని న్యూస్: పార్వతీపురం నియోజకవర్గం, బలిజిపేట మండలం, సుభద్ర గ్రామంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యక్రమాల నిర్వహణ కార్యదర్శి బాబు పాలూరు చేతుల మీదుగా కర్రి అచ్యుత రావు, బోను హరి కృష్ణ, గుంప క్రిష్ణ తదితర 30 కుటుంబాలు వైసిపి పార్టీని వీడి జనసేన పార్టీలో జాయిన్ అవ్వడం జరిగింది. వీరితో పాటు గంగాడ గ్రామానికి చెందిన మాజీ వైస్ సర్పంచ్ దివంగత నేత దత్తి శివరావు సతీమణి దత్తి లక్ష్మి గారిని బాబు పాలూరు జనసేన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల నాయకులు గంట్యేడ స్వామి నాయుడు, పైల ప్రసాద రావు, మామిడి సత్యనారాయణ, పకీరు నాయుడు, జనార్ధన్, కళ్యాణ్ మరియు సుభద్ర గ్రామం తెలుగు దేశం నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు పాల్గొన్నారు.

## నందలూరు మండలంలో ప్రచారంలో పాల్గొన్న యల్లటూరు

శతఘ్ని న్యూస్: ఉమ్మడి కడప జిల్లా రాజంపేట నియోజకవర్గం నందలూరు మండలం అరవపల్లె, బస్టాండు కూడలి, గొల్లపల్లె, నీలిపల్లె లలో జనసేన, బిజెపి, టిడిపి కూటమి బలపరిచిన రాజంపేట పార్లమెంటు మరియు అసెంబ్లీ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారంలో జనసేన పార్టీ రాజంపేట పార్లమెంటు సమన్వయకర్త యల్లటూరు శ్రీనివాస రాజు పాల్గొన్నారు.

రాబోయే ఎన్నికల్లో కమలం గుర్తుకు ఓటు వేసి రాజంపేట పార్లమెంటు అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి గారిని మరియు సైకిల్ గుర్తుకు ఓటు వేసి రాజంపేట అసెంబ్లీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించి ఇప్పుడు ఉన్న ఈ రాక్షస ప్రభుత్వాన్ని సాగనంపాలని యల్లటూరు శ్రీనివాస రాజు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాజంపేట పార్లమెంట్ నాయకులు సాయి లోకేష్, మాజీ ఆర్ టి సి చైర్మన్ యెద్దల సుబ్బరాయుడు, మాజీ జెడ్పీటీసి యల్లటూరు శివరామరాజు, మాజీ జెడ్పీటీసి షబ్బీర్ అహ్మద్, మాజీ నాగిరెడ్డిపల్లె సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, మాజీ అగ్రికల్చరల్ మార్కెట్ చైర్మన్ యెద్దల సాగర్, పిండిబోయిన కృష్ణ, పల్లె సుబ్రమణ్యం, మైనారటీ అమీర్, జంగంశెట్టి సుబ్రమణ్యం, వినోద్ వర్మ, సమ్మెట చిన్న, శివారెడ్డి, సునీత వర్మ, నాగేశ్వరరావు, నరేంద్రరాజు, మురళి, ఆదినారాయణ, ఆకుల చలపతి, గురివిగారి వాసు, ప్రశాంత్ తిప్పాయపల్లె, సోమశేఖర్, పులి నరసింహులు, సునీల్, వంశీ, నాని, కార్తిక్, జాని, వినయ్, సాయి, మధు తదితరులు పాల్గొన్నారు.



## వసంత కృష్ణ ప్రసాద్ విజయమే లక్ష్యంగా కృషి చేస్తాం: పోలిశెట్టి తేజ



శతఘ్ని న్యూస్: మైలవరం నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన మరియు బిజెపి ఉమ్మడి అభ్యర్థి వసంత వెంకట కృష్ణ ప్రసాద్ విజయానికి తమ వంతు బాధ్యతగా ఇబ్రహీంపట్నం జనసేన పార్టీ మండల మరియు తుమ్మలపాలెం ఎంపీటీసీ సభ్యులు పోలిశెట్టి తేజ ఇబ్రహీంపట్నం మండలంలో ఇంటింటికీ ప్రచార కార్యక్రమం మొదలుపెట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిలుకూరు గ్రామంలో పోలిశెట్టి తేజ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ఉమ్మడి అభ్యర్థులు అయినటువంటి వసంత కృష్ణ ప్రసాద్ ని, కేశినేని చిన్ని గెలిపించాలని తమ విలువైన ఓటును వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కేతేపల్లి సుబ్బారావు, జనసేన నాయకులు జగదీష్, పూర్ణచంద్రరావు మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు జనసైనికులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అత్యంత దయనీయంగా రహదారుల పరిస్థితి

**రోడ్ల దుస్థితి చూస్తే రాష్ట్ర అభివృద్ధి తెలిసిపోతుంది**

**కనుమరుగైన గ్రామీణ రోడ్లు**

**జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో -కన్వీనర్ పెంటేల బాలాజి**



శతఘ్ని న్యూస్: చిలకలూరిపేట: ఐదేళ్ల జగన్ పరిపాలనలో రాష్ట్రంలో రోడ్ల దుస్థితి అధ్వాన్నంగా తయారైందని, రాష్ట్రం అభివృద్ధికి కృషి చేస్తున్నా.. అని మాయమాటలు చెప్పే జగన్ ఆయన చేసిన అభివృద్ధి ఏంటో ఏ రోడ్డును చూసినా ఇట్టే తెలుస్తుందని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో –కన్వీనర్ పెంటేల బాలాజి చెప్పారు. ఆదివారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ ఏళ్ల తరబడి నిర్వహణ లేక కొన్ని గ్రామాల్లో రోడ్లు కనుమరుగయ్యాయని,. కొన్ని గ్రామాల్లో లింక్‌రోడ్లు తారు పూర్తిగా తుడిచిపెట్టుకుపోయాయని ఆరోపించారు.. దీంతోకొన్ని వందల గ్రామాలకు బస్సులు నడపలేక సర్వీసులను నిలిపేశారని. ఆ గ్రామాలకు ఆటోల్లోనేప్రయాణం సాగించాల్సిన దుస్థితి ఏర్పడిందని తెలిపారు. ఆర్‌అండ్‌బీ శాఖ ఉన్న గుంతల రోడ్ల మరమ్మతులకు, కొత్త రోడ్లు వేయడానికి ప్రభుత్వానికి ఏటా అంచనా వ్యయం పంపుతున్నా. కానీ నిధులు మంజూరు కావడం లేదని, కాంట్రాక్టులు సైతం ముందుకు రావటం లేదన్నారు. రోడ్ల దుస్థితిపై మొదటిగా పోరాటం చేసింది జనసేనే. రాష్ట్రంలో రోడ్లను మరమత్తులు చేయాలని మొదటిసారిగా ఉద్యమ రూపంలో పోరాటం చేసింది జనసేన పార్టీయే అని, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు రాష్ట్రంలో మరమత్తులకు గురైన ప్రతి రోడ్డు వద్ద ఆందోళనలు నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. దీని వల్ల కొంతమేర ప్రభుత్వం రోడ్ల మరమత్తులను ప్రారంభించిందన్నారు. రోడ్లపై ప్రయాణం నరకప్రాయంగా మారుతుందని పేర్కొన్నారు. ప్రతి రోజు ఆధ్వాన్న రోడ్లపై ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, ఎంతో మంది గాయపడటం, మృత్యువాత పడటానికి రోడ్ల దుస్థితే కారణమన్నారు. రాష్ట్రంలో రహదారుల పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందని, పెద్ద పెద్ద గోతులు పడి, రాళ్లు తేలిన రోడ్ల మీద ప్రయాణించలేక ప్రజలు నిత్యం నరకం అనుభవిస్తున్నారని పేర్కొన్నారు. పొరుగు రాష్ట్రాల నేతలు సైతం మన రోడ్ల గురించి ఎద్దేవా చేసే స్థాయికి పరిస్థితి చేరిందని తెలిపారు.

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

సోమవారం, 22 ఏప్రిల్ 2024




## ఏలూరు జనసేన పార్టీలోకి భారీ చేరికలు




శతఘ్ని న్యూస్: ఏలూరు నియోజకవర్గంలోని స్థానిక 12,13వ డివిజన్ల నుండి రాష్ట్ర మాల మహానాడు సెక్రటరీ సానాసి రమణతో పాటు సుమారు 30 మంది ఎస్సీ నాయకులు ఆదివారం జనసేన పార్టీలోకి జాయిన్ అయ్యారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అధికార ప్రతినిధి, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ రెడ్డి అప్పల నాయుడు నూతనంగా జాయిన్ అయిన వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ వైసీపీ చేస్తున్న అరాచకాలు అన్యాయాలు అక్రమాలు దౌర్జన్యాలు తట్టుకోలేక వైసీపీ నుండి కార్యకర్తలు జనసేనలోకి చేరుతున్నారు. పవన్ కళ్యాణ్ గారు ఆశయాలు జనసేన పార్టీ సిద్ధాంతాలు నచ్చి పవన్ కళ్యాణ్ గారి అడుగుజాడల్లో నడవాలని యువత ముందుకు వస్తున్నారని, చేరిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో మీకు ఏ విధమైన సమస్యలు వచ్చినా జనసేన పార్టీ ఎప్పుడూ అండగా నిలుస్తుందని, చేరిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ జనసేన టిడిపి బిజెపి పార్టీల కూటమి అభ్యర్థి బడేటి చంటి గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏలూరు నగర అధ్యక్షులు నగిరెడ్డి కాశీ నరేష్, ప్రధాన కార్యదర్శి సరిది రాజేష్, కార్యదర్శి కందుకూరి ఈశ్వరరావు, మీడియా ఇంచార్జ్ జనసేన రవి తదితరులు పాల్గొన్నారు.

## పాలకొండ నియోజకవర్గంలో నిమ్మక జయకృష్ణ ప్రచారం

శతఘ్ని న్యూస్: పాలకొండ నియోజకవర్గంలో ప్రచారంలో పాల్గొన్న నిమ్మక జయకృష్ణ గ్లాస్ గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఎన్డీఏ తరపున పాలకొండ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న జనసేన అభ్యర్థి నిమ్మక జయకృష్ణ అన్నారు. ఈ ప్రచారంలో ఉమ్మడి అభ్యర్థి నిమ్మక జయకృష్ణ మరియు రాష్ట్ర ప్రధానకార్యదర్శి విజయనగరం అసెంబ్లీ ఇంచార్జి శ్రీమతి పాలవలస యశస్వి జనసేన-బిజెపి-టిడిపి శ్రేణులు యువత పెద్ద ఎత్తున ప్రచారంలో పాల్గొన్నారు.



## కాపునాడు మండల అధ్యక్షులుగా మద్దింశెట్టి సురేష్ నియామకం



శతఘ్ని న్యూస్: డా అంబేద్కర్ కోనసీమజిల్లా,ఉప్పలగుప్తంమండల కాపునాడు మండల అధ్యక్షునిగా మద్దింశెట్టి సురేష్(సుబ్బరాజు) ను నియమించారు. ఈ మేరకు కాపునాడు వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్బిరెడ్డి సురేష్ ద్వారా ఉత్తర్వులు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో కాపుల అభ్యున్నతి, సంక్షేమం కొరకు దివంగత వంగవీటి మోహన రంగా, పిళ్ళా వేంకటేశ్వర రావు వంటి పోరాట యోధుల స్ఫూర్తితో నిర్విరామంగా కృషి చేస్తానన్నారు. తన ఎంపికకు కృషి చేసిన కాపునాడు ఉపాధ్యక్షులు గంగుమళ్ళ శ్రీనివాస్, నిమ్మకాయల జగ్గయ్య నాయుడు, అరిగెల నానాజీ, పోలిశెట్టి భాస్కరరావు, నల్లా శ్రీధర్, లింగోలు పండు, ఆకుల సూర్య నారాయణమూర్తి, ఆకుల బుజ్జి, సలాది నాగరాజు, చిక్కం పెదబాబు, గొలకోటి సత్తిరాజు తదితర పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. జనసేన కుటుంబ సభ్యులు సురేష్ కి ప్రత్యేక ధన్యవాదములు శుభాకాంక్షలు.

## కోనసీమ టీడీపీ అభ్యర్థులకు బి-ఫారం లు అందజేత



శతఘ్ని న్యూస్: కోనసీమ జిల్లా: డాక్టర్ బి ఆర్ అంబెడ్కర్ కోనసీమజిల్లా, తెలుగుదేశం అభ్యర్థులకు బి -ఫారం లు అందచేశారు. అమలాపురం పార్లమెంట్ ఎంపి, ఐదు అసెంబ్లీ అభ్యర్థులకు బి ఫారంలు అందజేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు. వేగుళ్ల జోగేశ్వరరావు (మండపేట), అయితాబత్తుల ఆనందరావు (అమలాపురం), దాట్ల సుబ్బరాజు (ముమ్మిడివరం), గంటి హరీష్ మాధుర్ (అమలాపురం ఎంపి అభ్యర్థి), బండారు సత్యానందరావు (కొత్తపేట), వాసంశెట్టి సుభాష్ (రామచంద్రపురం) లు బి ఫారం లు అందుకున్నారు.

## పాంగి రాజారావుని మర్యాదపూర్వకంగా కలసిన వంపూరు గంగులయ్య



శతఘ్ని న్యూస్: పాడేరులో జనసేన పార్టీ పార్లమెంట్ ఇన్చార్జి వంపూరు గంగులయ్య అరకు అసెంబ్లీ బిజెపి టిడిపి జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి పాంగి రాజారావుని మర్యాదపూర్వకంగా జనసైనికులు కలవడం జరిగింది.

## ఆళ్లగడ్డలో వైఎస్ఆర్సిపి నుంచి టిడిపిలోకి భారీ చేరికలు


శతఘ్ని న్యూస్: నంద్యాల జిల్లా, ఆళ్లగడ్డ నియోజక వర్గంలో వైఎస్ఆర్ సీపీకి భారీ షాక్ తగిలింది. దొర్నిపాడు మండలానికి చెందిన బలిజ వర్గీయులు, ఇతర గ్రామాలకు చెందిన టిడిపి అభిమానులు పగడాల శ్రీనివాసరావు, వెంకటకృష్ణయ్య ఆధ్వర్యంలో దాదాపు 200 కుటుంబాలు 2500పైగా ఓటర్లు భూమా విఖ్యాత్ రెడ్డి, భార్గవ్ నాయుడు సమక్షంలో ఆళ్లగడ్డ ఎమ్మెల్యే అభ్యర్థి అఖిలప్రియ మరియు నంద్యాల ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరికి మద్దతుగా టిడిపిలో చేరడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి రాచరిక, నియంతృత్వ వారసత్వ పాలనకు, దౌర్జన్యానికి, గుండాయిజానికి చరమగీతం పాడాలని, ప్రజా సంక్షేమం కోసం, కాపు బలిజల సంక్షేమం కోసం కృషి చేసిన చంద్రబాబు నాయుడుకి మా మద్దతు తెలుపుతున్నాం. కాపు రిజర్వేషన్లను అమలు చేయని వైఎస్ఆర్సిపి ప్రభుత్వాన్ని గద్దె దింపడానికి రాయలసీమ లోని బలిజలు సిద్ధంగా ఉన్నారు. కాపుల సంక్షేమం కోసం మంజునాథ కమిషన్ వేసి బిసిఎఫ్ జాబితాలో చేర్చి ఐదు శాతం రిజర్వేషన్లు ఈడబ్ల్యూఎస్ కోటాలో అమలు చేస్తానన్న చంద్రబాబు నాయుడుకే మా మద్దతు ఉంటుంది. త్వరలోనే నంద్యాల ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరిని కలిసి మా మద్దతును తెలుపుతూ నంద్యాల జిల్లాలో టిడిపి జెండాను ఎగరేస్తాం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దొర్నిపాడు మండలానికి సంబంధించిన పగడాల శ్రీనివాసరావు, పగడాల రామకృష్ణయ్య, ప్రతాప్, సతీష్ పృధ్వీరాజు, నాగరాజు, భూపనపాటి శేఖర్ మరియు దొర్నిపాడు గ్రామానికి చెందిన జనసేన, టీడీపి అభిమానులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 22 ఏప్రిల్ 2024




## పిఠాపురం యండపల్లిలో శ్రీ నాగబాబుకి ఘన స్వాగతం

శతఘ్ని న్యూస్: పిఠాపురం నియోజకవర్గం యు. కొత్తపల్లి మండలం యండపల్లిలో జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. నాగబాబు గారికి ఆదివారం ఘన స్వాగతం లభించింది. యండపల్లిలో ఎన్నికల ప్రచారానికి విచ్చేసిన నాగబాబు గారికి రామాలయం సెంటర్ నుండి వినాయకుడి గుడి సెంటర్ వరకు వేలాది సంఖ్యలో ప్రజలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వినాయకుడి గుడి సెంటర్ దగ్గర ఏర్పాటు చేసిన వేదికపై నుంచి శ్రీ నాగబాబు గారు ప్రసంగించారు. వైసీపీ నాయకుల రాక్షస పాలన రాష్ట్రంలో ప్రతీ పౌరుడిని విసుగు చెందించిందని, జనసేన, తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీ కూటమి ప్రభుత్వంలో అభివృద్ధితో కూడిన సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతాయని అన్నారు. ప్రజలకు సేవ చేయడానికి శ్రీ పవన్ కళ్యాణ్ గారు పిఠాపురం నియోజకవర్గం ఎంచుకున్నారని చెప్పారు. పిఠాపురం నియోజకవర్గంను దేశంలోనే ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దే ప్రణాళికతో శ్రీ పవన్ కళ్యాణ్ గారు వస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా సూపర్ సిక్స్ మ్యానిఫెస్టో, పిఠాపురం నియోజకవర్గం కోసం ప్రత్యేకంగా తయారు చేసిన మ్యానిఫెస్టో గురించి వివరించారు. తెలుగుదేశం పార్టీ పిఠాపురం నియోజకవర్గం ఇంచార్జ్ శ్రీ ఎస్.వీ.ఎస్.ఎన్. వర్మ మాట్లాడుతూ పిఠాపురం నియోజకవర్గంలో శ్రీ పవన్ కళ్యాణ్ గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించడానికి కలిసి రావాలని పిలుపునిచ్చారు. శ్రీ మత్సా అప్పాజీ, శ్రీ మురాలశెట్టి సునీల్ కుమార్, శ్రీ మత్సా శ్రీనివాసరావు, శ్రీ తెలగంశెట్టి వెంకటేశ్వరరావు, శ్రీ జ్యోతుల శ్రీనివాస్, శ్రీ పిల్లా శ్రీధర్, శ్రీ మారిశెట్టి సత్తిబాబు, శ్రీ సానా నాగు, శ్రీ గుండ్ర రాజు దొర తదితరులు పాల్గొన్నారు.

## జనసేన కొత్తవలస టౌన్ పార్టీ కమిటీ ప్రకటన

శతఘ్ని న్యూస్: శృంగవరపుకోట: జనసేన శృంగవరపుకోట నియోజకవర్గ సమన్వయకర్త వబ్బిన సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆదివారం కొత్తవలస పార్టీ కార్యాలయంలో 23 సభ్యులతో కూడిన కొత్తవలస టౌన్ కమిటీ నియమించడం జరిగింది. గాలి అప్పారావుని కొత్తవలస టౌన్ అధ్యక్షుడిగా నియమించడం జరిగింది. అలాగే ఉపాధ్యక్షులుగా అంతకాపల్లి లక్ష్మణరావు మరియు ఎలిమిరెడ్డి లక్ష్మీకాంత్ నియమితులయ్యారు. ప్రధాన కార్యదర్శులుగా రాందాస్ కాశీ మరియు బంధం సత్యనారాయణ నియమితులయ్యారు. మరియు 6 సభ్యులను కార్యదర్శులుగాను, 12 సభ్యులను సంయుక్త కార్యదర్శులుగాను గాను నియమించడం జరిగింది. నూతన కమిటీకి అభినందనలు తెలియజేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాల్సిందిగా నియోజకవర్గ సమన్వయకర్త వబ్బిన సత్యనారాయణ కోరడం జరిగింది.



## చరిత్రలో నిలిచేలా పెమ్మసాని చంద్రశేఖర్ నామినేషన్



శతఘ్ని న్యూస్: గుంటూరు: గతంలో ఎన్నడూలేని విధంగా నభూతో నభవిష్యత్ అనే రీతిలో చరిత్రలో నిలిచేలా ఎన్డీయే కూటమి బలపరిచిన టీడీపీ గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ నామినేషన్ కార్యక్రమం జరగనుందని జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. సోమవారం పార్లమెంట్ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ తో పాటూ గుంటూరు అసెంబ్లీ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి గల్లా మాధవి , తూర్పు నియోజకవర్గ అభ్యర్థి నసీర్ అహ్మద్ నామినేషన్ వేయనున్న నేపధ్యంలో ప్రజలు తమ నిండైన ఆశీస్సులు అందించాలని ఆయన కోరారు.రాష్ట్రంలో ఐదేళ్లుగా సాగుతున్న క్షుద్ర పాలన అంతానికి తొలి అడుగు వేస్తున్న కూటమి అభ్యర్థులకు బాసటగా ప్రతీ ఒక్కరూ నిలవాలని అభిలాషించారు. నవశఖానికి ఆలంబనగా , రాష్ట్ర పునర్నిర్మాణం కోసం జరుగుతున్న మహాసంగ్రామంలో ప్రజలే సైనికులుగా పోరాడాలని కోరారు. రాష్ట్ర ప్రజల కోసం , భావితరాల బంగారు భవిష్యత్ కోసం సమాజ , ప్రజాస్వామ్య సంక్షేమ సారధులంతా ఏకతాటిపైకి రావాల్సిన చారిత్రాత్రక సమయం అసన్నమైందని ఆళ్ళ హరి అన్నారు.

## కంభం పట్టణంలో ఇంటింటా ఎన్డీయే కూటమి ప్రచారం

శతఘ్ని న్యూస్: గిద్దలూరు నియోజకవర్గం, కంభం పట్టణంలో కాపవీధి, దాల్ సాబ్ వీధి ఇంటింటికి తిరిగి ఎన్నిక ప్రచారం నిర్వహించి మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లో గిద్దలూరు ఎన్డీయే కూటమి శాసన సభ అభ్యర్థిగా పోటీ చేయుచున్న ముత్తుముల అశోక్ రెడ్డి గారికి, పార్లమెంట్ అభ్యర్థిగా మాగుంట శ్రీనివాసులురెడ్డిని సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరిన అశోక్ రెడ్డి సోదరుడు జగన్నాథ్ మరియు బీజేపీ టీడీపీ నాయకులు. కూటమి నాయకులతో కలిసి ప్రచారంలో పాల్గొన్న జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి లంకా నరసింహ రావు, కంభం మండల అధ్యక్షులు తాడిసెట్టీ ప్రసాద్, మండల నాయకులు సందు నారాయణ, కార్యదర్శి రంగనాయకులు సంయుక్త కార్యదర్సులు వేము ప్రవీణ్ కుమార్, శివ కేశవ, నల్లబోతుల గోపి చంద్, బొగెం శ్రీను, శేషు, ప్రసాద్, చంద్ర, కృషంశెట్టి కాశయ్య, నవత శ్రీను తదితరులు పాల్గొన్నారు.



